# IMMANUEL BIBLE COLLEGE

CHRISTIANPET NIDUBROLU




దేవుని వాక్యం చేత మానవుని శరీరము శుద్ధి చేయబడాలి. మన హృదయాలను కడుగబడుట అనే ప్రక్రియ ద్వారా శుద్ధి పరిశుద్ధత మనకు వచ్చును. ఇదియే పరిశుద్ధికరణ విదానం. దీని యెక్క సంకల్పమే మనం శుద్ధిచేయబడుట.

పాతనిబంధనలో పరిశుద్ధతను పవిత్రీకరణ మంటారు. అనగా అంకితమియ్యబడుట, ఘనపరచబడుట, మరియు శుద్ధికరించబడుట. శుభ్రపరచుట దేవుని వాక్యము చేత మనకు శుద్ధికలుగుట అనగా ప్రక్షాళనొందుట.

యోహాను 17:17 "సత్యమందు వారిని ప్రతిష్ఠచేయుము నీవాక్యమే సత్యము". అంప్లిఫైడ్ ప్రకారము "సత్యమందు వారిని (శుద్ధి, ప్రక్షాళన, నీనుండి ప్రత్యేకింపబడుట, పరిశుద్ధులుగా చేయుట)ప్రతిష్ఠచేయుము నీవాక్యమే సత్యము".

ఎఫేసి 5:26 "మన ప్రభువైన యేసు క్రీస్తు పేరిట సమస్తమునుగూర్చి తండ్రి యైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతలు చెల్లించుము".

యోహాను 15:3 నేను నీతో చెప్పిన మాటను బట్టి మీరు ఇప్పుడు పవిత్రులైఉన్నారు.

హెబ్రీ 12:10-12 "వారు కొన్ని దినముల మట్టుకు తమకు ఇష్టము వచ్చినట్టు మనలను శిక్షించిరి గాని మనము తన పరిశుద్ధతలో పాలుపొందలేమని మనమేలుకొరకే ఆయన శిక్షించుచున్నాడు.మరియు ప్రస్తుతమందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునే గాని సంతోషకరముగా కనబడదు అయినను దానియందు అభ్యాసము కలిగిన వారికి అది నీతి యను సమాదాన కరమయిన ఫలమిచ్చును కాబట్టి వడలిన చేతులు సడలిన మోకాళ్లను బలపరచుడి." "వారు (మన భూసంబంధమైన తండ్రి) కొన్ని దినముల మట్టుకు తమకు ఇష్టము వచ్చినట్టు మనలను శిక్షించిరి గాని మనము తన పరిశుద్ధతలో పాలుపొందలేమని మనమేలుకొరకే ఆయన(దేవుడు) శిక్షించుచున్నాడు.మరియు ప్రస్తుతమందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునే గాని సంతోషకరముగా కనబడదు అయినను దానియందు అభ్యాసము(దేవునితో సరైన జీవనము , సరిగా నిలువబడుటద్వారా వచ్చు ఫలమును దైవ ఆలోచన సంకల్పము క్రియలతో పోల్చబడిన ఫలముయొక్క పంట) కలిగిన వారికి అది నీతి యను సమాదాన కరమయిన ఫలమిచ్చును కాబట్టి వడలిన చేతులు సడలిన మోకాళ్లను బలపరచుడి."

హెబ్రీ12:14 "అందరితో సమాదానమును పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి.పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు".అంప్లిఫైడ్ బైబిలు ప్రకారము "అందరితో సమాదానమును పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి.పరిశుద్ధత లేకుండ ఎవడును(ఎప్పటికిని) ప్రభువును చూడడు".

మత్తయి5:8 "హృదయశుద్ధి గలవారు ధన్యులు: వారు దేవుని చూచెదరు"

లూకా 1:67-75 "అతని తండ్రి జకర్యా పరిశుద్ధాత్మ పూర్ణుడై ఉండునట్లు ప్రవచించెను. ప్రభువైన ఇశ్రాయేలు దేవుడు స్తుతింపబడును గాక ఆయన తన ప్రజలకు దర్శనమిచ్చి, వారికి విమోచన కలుగజేసెను. తన సేవకుడైన దావీదు వంశమునందు మన కొరకు రక్షణ శృంగమును, అనగా మన శత్రువుల నుండియు మరలను ద్వేషించువారినందరిని చేతినుండియు తప్పించి రక్షణ కలుగజేసెను. దీనిని గూర్చి ఆయన ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను. ఆయన మన పితరులను కరుణించుటకును తన పరిశుద్ధనిబంధనను, ఆనగా మన తండ్రియైన అబ్రహాముతో తాను చేసిన ప్రయాణమును జ్ఞాపకముచేసుకొనుటకును మనము శత్రువుల చేతినుండి విడిపింపబడి, మన జీవిత కాలమంతయు నిర్భయులమై, ఆయన సన్నిధిని పరిశుద్ధముగాను నీతిగాను ఆయననుసేవింపను అనుగ్రహించుటకును ఈరక్షణ కలుగజేసెను".

మనము ప్రభువుకు ముందు పరిశుద్ధతతో మెలగాలి

రోమా 6:16-22 "లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురు, అవి చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరులోబడుదురో దానకే దాసులగుదురని మీరుఎరుగరా మీపాపమునకు దాసులైఉంటిరే గాని ఏఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడినవారై, పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము. మీశరీరబలహీనతలుబట్టి మనుష్యరీతిగా మాట్లాడుచున్నాను; ఏమనగా అక్రమముచేయుటకై, అపవిత్రతకును అక్రమమునకును మీ అవయవములను దాసులుగా ఏలాగు అప్పగించుడి. మీరు పాపమునకు దాసులైఉన్నప్పుడు నీతి విషయమై నిర్బంధములేనివారై ఉంటిరి. అప్పటికి క్రియవలన మీకేమి ఫలముకలిగెను? వాటిని గురించి మీరిప్పుడు సిగ్గుపడుచున్నారుకారా? వాటిఅంతము మరణమే, అయినను ఇప్పుడు పాపమునుండి విమోచింపబడిదేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము; దాని అంతము నిత్యజీవము".

ఎఫేసి 4:24 నీతియు యదార్థమైన భక్తియు గలవారై, దేవునిపోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను.

1థెస్స 4:7"పరిశుద్ధులగుటకై దేవుడు మనలను పిలిచెను గాని అపవిత్రులగుటకు పిలువలేదు". అంప్లిఫైడ్ బైబిలు ప్రకారము "పరిశుద్ధులగుటకై దేవుడు మనలను పిలిచెను గాని అపవిత్రులగుటకు (మనము ప్రక్షాళణ ద్వారా పవిత్రతకు అంకితములగుటకు) పిలువలేదు"

1థెస్స 3:12-13 "మరియు మన ప్రభువైన యేసు తన పరిశుద్ధులందరితో వచ్చినప్పుడు, మనతండ్రియైన దేవుని యెదుట మీహృదయములను పరిశుద్ధత విషయమై అనింద్యమైనవిగా అయన స్థిరపరచుటకై, మీము మీ యెడల ఏలాగు ప్రేమలో అభివృద్ధిపొంది వర్ధిల్లుచున్నాము, అలాగే మీరును ఒకని యెడల ఒకడును మనుష్యులందరి యెడల ప్రేమలో అభివృద్ధిపొంది వర్ధిల్లునట్లు దేవుడు దయచేయునుగాక".అంప్లిఫైడ్ బైబిలు ప్రకారము "మరియు మన ప్రభువైన యేసు తన పరిశుద్ధులందరితో వచ్చినప్పుడు, మనతండ్రియైన దేవుని యెదుట మీహృదయములను పరిశుద్ధత విషయమై అనింద్యమైనవిగా( నీ హృదయమెటువంటి నింద్యమైనవిగాక) అయన స్థిరపరచుటకై, మీము మీ యెడల ఏలాగు ప్రేమలో అభివృద్ధిపొంది వర్ధిల్లుచున్నాము, అలాగే మీరును ఒకని యెడల ఒకడును మనుష్యులందరి(మెస్సయ్యా) యెడల ప్రేమలో అభివృద్ధిపొంది వర్ధిల్లునట్లు దేవుడు దయచేయునుగాక"

